ఏకదంతా.. వెళ్లిరావయ్యా

● పలు మండపాల్లో లంబోదరుడికి పూజల నిర్వహణ ● గణపయ్య లడ్డూ కోసం వేలం పాల్గొన్న భక్తులు ● నిమజ్జన రథాలను ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీగణేశ్

బొల్లారం ఆదర్శనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లడ్డూను రూ.1.90లక్షలకు సొంతం చేసుకున్న అసోసియేషన్ సభ్యులు


రాంగోపాల్‌పేట్ మాజీ కార్పొరేటర్ మల్లికార్జున్‌గౌడ్ ఆధ్వర్యంలో లడ్డూ వేలం పాటలో పాల్గొన్న భక్తులు, నిర్వాహకులు

సికింద్రాబాద్ గణపతి ఆలయంలో గణనాథుడికి పూజలు చేసి రథోత్సవ ఊరేగింపు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేశ్, తదితరులు

బొల్లారం/మారేడ్‌పల్లి/కంటోన్మెంట్/అమీర్‌పేట్/బన్సీలాల్‌పేట్/బేగంపేట్/సికింద్రాబాద్, సెప్టెంబర్ 17: తొమ్మిది రోజులుగా మండపాల్లో పూజలు అందుకున్న గణనాథుడు మంగళవారం గంగమ్మ ఒడికి చేరుకున్నాడు. గణేశ్ లడ్డూ వేలం పాటలకు భక్తుల నుంచి విశేష స్పందన లభించింది. లడ్డూ దక్కించుకునేందుకు భక్తులు పోటీ పడ్డారు. సికింద్రాబాద్, కంటోన్మెంట్, సనత్‌నగర్ పరిధిలోని పలు బస్తీ, కాలనీల్లో గణనాథులు నిమజ్జనానికి తరలివెళ్లాయి. భక్తులు శోభాయాత్రలు నిర్వహించారు. బొల్లారం ఆదర్శనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కంటోన్మెంట్ ఎనిమిదో వార్డు పరిధిలోని ఆదర్శనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పూజలు చేశారు. అనంతరం లడ్డూ వేలం పాటలో అసోసియేషన్ రూ.1.90లక్షలకు సొంతం చేసుకున్నారు. బోయిన్‌పల్లిలోని చందూలాల్ బౌలి, బాపూజీనగర్‌లో నవరాత్రులను పురస్కరించుకుని బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్‌తో కలిసి వినాయక కమిటీ అసోసియేషన్ సభ్యులు పూజలు నిర్వహించారు. అనంతరం జంపన ప్రతాప్‌ను సత్కరించారు. అన్నదానంలో పాల్గొన్నారు. మౌళి, శేఖర్, జానీగీర్‌గౌడ్, కిరణ్, శేఖర్, కృష్ణ పాల్గొన్నారు.

న్యూబోయిన్‌పల్లి కంసారి బజార్‌లో రుద్రా ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన లడ్డూ వేలంలో రాగిరు రాముగౌడ్ రూ.3లక్షలకు దక్కించుకున్నారు. న్యూబోయిన్‌పల్లిలో రాణా ప్రతాప్ యువసేన ఏర్పాటు చేసిన మండప వేలంలో వడ్ల తేజు రూ.75వేలకు లడ్డూ దక్కించుకున్నాడు.

సికింద్రాబాద్ గణపతి ఆలయంలో గణనాథుడి రథోత్సవం శోభాయమానంగా సాగింది. ఈ సందర్భంగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్ స్వామి వారికి పూజలు చేసిన అనంతరం రథోత్సవాన్ని ప్రారంభించారు. స్థానిక కార్పొరేటర్ కొంతం దీపిక, జీహెచ్‌ఎంసీ మాజీ కోఆప్షన్ సభ్యుడు సీఎన్ నర్సింహ ముదిరాజ్, ఆలయ మాజీ చైర్మన్ పిట్ల నాగేశ్ ముదిరాజ్ రథోత్సవంలో పాల్గొన్నారు. ఈఓ వినోద్, స్థానిక బస్తీవాసులు పాల్గొన్నారు.

సికింద్రాబాద్, బేగంపేటతో పాటు పరిసరాల నుంచి వచ్చిన గణపతులను మహాత్మాగాంధీ రోడ్డు మీదుగా ట్యాంక్‌బండ్‌కు తరలించారు. తిలకించేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

సికింద్రాబాద్‌లో ఎమ్మెల్యే పద్మారావు, అలాగే రాంగోపాల్‌పేట మాజీ కార్పొరేటర్ అత్తెల్లి మల్లికార్జున్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, బండిమ్మెట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ జి.నాగేందర్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన గణేశ్‌లను పండగ వాతావరణంలో భారీ సెట్టింగ్‌ల నడుమ ఊరేగించారు.

రాంగోపాల్‌పేట్ డివిజన్ రాష్ట్రపతి రోడ్డులో ఓల్డ్ బోయిగూడ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపం వద్ద తొలిసారిగా లడ్డూ వేలం పాట నిర్వహించారు. వేలంలో స్థానికుడు జి.రూపేశ్‌కుమార్ జీఎస్ ఇంజినీరింగ్ ఇండస్ట్రీస్‌కు చెందిన ఆయనతో పాటు హనుమాన్ కోకోనట్ మోండా మార్కెట్లకు చెందిన రంగనాథ్ రూ.1,01,000 వేలం పాటలో లడ్డూను దక్కించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

సీతాఫల్‌మండిలో బీజేపీ నేత రాచమల్ల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపాన్ని మైలార్‌గడ్డ మారుతి వ్యాయమ శాల సభ్యులు మాదిరెడ్డి జలంధర్‌రెడ్డి, నిర్మల్‌కుమార్‌గౌడ్, గౌడ్ శ్రీను, లంబుకుమార్, రమేశ్, జాషు, మాస్టర్, ప్రతాప్, అశోక్‌కుమార్ పాల్గొన్నారు. ఇందిరానగర్ నేతాజీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిమజ్జనానికి తరలివెళ్లారు. మేడిబావిలో గణేశ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లడ్డూ వేలం నిర్వహించారు. నరేశ్, హరికాంత్, చిన్నా, రఘు, కళ్యాణ్, వినయ్, సోను, సాయి పులి పాల్గొన్నారు. రూ.2,71,800కు అమరావతి గ్రూపు దక్కించుకున్నట్టు కొండల్ వెంకటేశ్వర్‌రావు తెలిపారు. బీదలబస్తీలో వివేక్ ఆధ్వర్యంలో జరిగిన లడ్డూ వేలంలో రూ.36,000 వేలకు లింగమూర్తి, కన్య, రంగమణి, మంజుల దక్కించుకున్నారు. ఈస్ట్ జోన్ ఏసీపీ జైపాల్‌రెడ్డి ఆదేశాలతో చిలుకలగూడ, వారాసిగూడ పోలీసులు పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు.

నియోజకవర్గ పరిధిలోని మైలార్‌గడ్డ చౌరస్తాలో నిమజ్జనానికి తరలివెల్లే పార్వతీ తనయుల ఊరేగింపునకు స్వాగతం పలికేందుకు వేదికను ఏర్పాటు చేసినట్టు బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గరిగపోగుల చంద్రశేఖర్ పేర్కొన్నారు.

బోయిన్‌పల్లిలో నిర్వహించిన నిమజ్జనంలో మట్టి విగ్రహాన్ని ఇంట్లోనే నిమజ్జనం చేస్తున్న బాలుడు జంపన రిషిత్

బోయిన్‌పల్లిలోని రాణా ప్రతాప్ యువసేన ఏర్పాటు చేసిన గణేశ్ మండపంలో లడ్డూను దక్కించుకున్న వడ్ల తేజు

లాల్‌బజార్‌లో పార్వతీ తనయుడి నిమజ్జన వేడుకల్లో పాల్గొన్న భక్తులు

చాచానెహ్రూనగర్‌లో సిద్ధి వినాయక ఫ్రెండ్స్ అసోసియేషన్ వేలంలో రూ.30,200కు లడ్డూ గెలుచుకున్న విజేత నరేన్, సోదరి కావ్య

బాపూజీనగర్‌లో పూజల్లో పాల్గొన్న బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్, తదితరులు


గాంధీ దవాఖానలో ఏర్పాటు చేసిన గణపతిని నిమజ్జనానికి తీసుకెళ్లారు. టీఎన్‌జీఓ గాంధీ యూనిట్ అధ్యక్షుడు ప్రభాకర్, కార్యదర్శి ప్రసన్న, శ్రావణ్, విశ్వనాథ్, సభ్యులు పాల్గొన్నారు

మేడిబావిలో గణేశ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లడ్డూ వేలం పాటలో పాల్గొన్న సభ్యులు

ఊరేగింపులో పాల్గొన్న జీహెచ్‌ఎంసీ మాజీ కోఆప్షన్ సభ్యుడు సీఎన్ నర్సింహ ముదిరాజ్, ఆలయ మాజీ చైర్మన్ పిట్ల నాగేశ్ ముదిరాజ్

సనత్‌నగర్ జెక్‌కాలనీ లక్ష్మినివాస్ అపార్ట్‌మెంట్స్‌లో నెలకొల్పిన మండపంలో లడ్డూ వేలంలో శ్యామ్, యంద్రమోహన్, రాజశేఖర్ రూ.65 వేలకు దక్కించుకున్నారు

డ్రాయింగ్ అండ్ పెయింటింగ్‌లో అవార్డు

డ్రాయింగ్ అండ్ పెయింటింగ్ పోటీలో గవర్నర్, మంత్రుల చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న విద్యార్థి తనిష్క

సికింద్రాబాద్, సెప్టెంబర్ 17: రైల్వే మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ డివిజన్ నిర్వహించిన డ్రాయింగ్ అండ్ పెయింటింగ్ కాంపిటీషన్‌లో అడ్డగుట్టకు చెందిన పల్లప్ మహేశ్ కుమార్తె తనిష్క రెండో స్థానం సాధించింది. సికింద్రాబాద్ సెయింట్ ఆన్స్‌లో 8వ తరగతి చదువుతున్న తనిష్క ఇటీవల నిర్వహించిన పోటీలో ప్రతిభ కనబరిచింది. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చేతుల మీదుగా తనిష్క అవార్డు అందుకుంది.

కంటోన్మెంట్, సెప్టెంబర్ 17: వరద బాధితులకు బెస్ట్ ఆగ్రోలైఫ్ లిమిటెడ్ అండగా నిలిచింది. మంగళవారం సీఎం రిలీఫ్ ఫండ్‌కు సంస్థ డైరెక్టర్ ఎస్‌బీవీఆర్ ప్రసాద్, వెంకట రెడ్డి, బొజ్జం వెంకటేశ్వర్లు డీజీఎంలతో కలిసి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి వరద బాధితుల సహాయార్థం రూ.5లక్షల చెక్కును అందజేశారు.

అన్నప్రసాద వితరణలో కార్పొరేటర్ హేమ

మైలార్‌గడ్డలో అన్నప్రసాదం భక్తులకు ఇస్తున్న కార్పొరేటర్ హేమ

సికింద్రాబాద్, సెప్టెంబర్ 17: వినాయక నిమజ్జనం సందర్భంగా కార్పొరేటర్ హేమ మైలార్‌గడ్డలో భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. కార్పొరేటర్ కుటుంబం 26 ఏండ్లుగా గణేశ్ నిమజ్జన ముగింపు ఉత్సవాల్లో భాగంగా భక్తులకు అన్న ప్రసాదాలు పంపిణీ చేస్తారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ హేమ మాట్లాడుతూ తమ కుటంబ సభ్యల ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో కరాటే రాజు, గడ్డం అశోక్, రాఘవేంద్ర, కళ్యాణ్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఆటోలకు పోస్టర్లను అతికిస్తున్న ఆటో డ్రైవర్ల సంఘం నాయకులు

సికింద్రాబాద్, సెప్టెంబర్ 17: కొత్తగూడెంలో ఈనెల 22, 23 తేదీల్లో జరగబోయే ఆటో క్యాబ్ ప్రైవేట్ మోటార్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర 3వ మహాసభలను జయప్రదం చేయాలని రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండీ ఉమర్‌ఖాన్ పిలుపునిచ్చారు. మంగళవారం మహాసభల పోస్టర్‌ను సికింద్రాబాద్‌లోని ఆటో స్టాండ్ వద్ద ఉమర్‌ఖాన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆటో కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఆటో క్యాబ్ డ్రైవర్లకు ఏడాదికి రూ.12 వేలు ఇవ్వాలని అన్నారు. మహాసభల జయప్రదానికి ఆటో కార్మికులు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు లతీఫుద్దీన్, ఎస్.లక్ష్మణ్ ఆరిఫ్ గౌస్, ఎండీ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిపై దాడి చేసిన ఇద్దరిపై కేసు

సికింద్రాబాద్, సెప్టెంబర్17: వినాయకుడి ఊరేగింపు సమయంలో వ్యక్తిపై దాడి చేసిన ఇద్దరిపై కేసు నమోదైన ఘటన తుకారాంగేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ శంకర్‌నాయక్ వివరాల ప్రకారం అడ్డగుట్టలోని మొండి బండానగర్ నుంచి కమ్యూనిటీహాలు వైపు గణనాథుని ఊరేగింపు వస్తుంది. మూల మలుపులో అడ్డుగా ఉన్న ద్విచక్ర వాహనాన్ని నిర్వాహకుడు రాంచందర్ పక్కకు జరుపుతుండగా వాహన యజమానులు షాను(19), అనీశ్(25) తమ అనుమతి లేకుండా జరుపుతావా అని వాగ్వాదానికి దిగారు. మాటా మాటా పెరిగి ఇద్దరూ రాంచందర్‌పై దాడి చేశారు. బాధితుడు మంగళవారం తుకారాంగేట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

లాల్‌బజార్‌లో గణనాథుడికి పూజలు చేస్తున్న భక్తులు

బాపూజీనగర్‌లో పూజలు చేస్తున్న బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్

తాతాచారి కాలనీలో బీఆర్ఎస్ నేత సురేశ్ యాదవ్ ఆధ్వర్యంలో లడ్డూను జగ్జీవన్ గౌడ్ రూ.86వేలకు దక్కించుకున్నారు

రాష్ట్రపతి రోడ్‌లో అత్తెల్లి మల్లికార్జున్‌గౌడ్ నేతృత్వంలో ఊరేగింపులో పాల్గొన్న నిర్వాహకులు

రాచమల్ల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో పూజల్లో పాల్గొన్న మైలార్‌గడ్డ మారుతి వ్యాయమశాల సభ్యులు

ఇందిరానగర్ నేతాజీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణపతి పూజల్లో పాల్గొన్న సభ్యులు

చిలకలగూడలో ఓంశ్రీసాయి ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పూజల్లో భక్తులు

వినాయక పూజల్లో పాల్గొన్న సభ్యులు

జాతీయ జెండాను ఎగురవేసిన ఎమ్మెల్యే

పికెట్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగురవేసిన ఎమ్మెల్యే

మారేడ్‌పల్లి, సెప్టెంబర్ 17: తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం పికెట్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఎమ్మెల్యే శ్రీగణేశ్ ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ సంస్థానానికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యం వచ్చిందంటే ఉక్కు మనిషి సర్దార్ వల్లాబాయ్ పటేల్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీరామనంద్, ఎస్.వెంకటేశ్, నాగేశ్‌యాదవ్, బల్వంత్‌రెడ్డి, సంతోష్‌యాదవ్, సంకి రవీందర్, రవీందర్ గుప్త, సరిత, సురేఖ, వెంకటేశ్వర్లు, బాబు రావు, నర్సింగ్‌యాదవ్‌లతో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విమోచన దినోత్సవం

సికింద్రాబాద్: తెలంగాణ విమోచన దినోత్సవాన్ని బీజేపీ నాయకులు జరుపుకున్నారు. బీజేపీ సీతాఫల్‌మండి డివిజన్ అధ్యక్షుడు అంబాల రాజేశ్వర్‌రావు ఆధ్వర్యంలో గుడ్‌విల్ హోటల్ చౌరస్తా వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రధాని జన్మదినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. నాయకులు సారంగపాణి, రాచమల్ల కృష్ణమూర్తి, హరి, భాస్కర్‌గిరి, సురేశ్, భాస్కర్, సంపత్, మూట గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా 'సెప్టెంబర్ 17'

ఉస్మానియా యూనివర్సిటీ: హైదరాబాద్ రాజ్యం భారత్‌లో కలిసిన సెప్టెంబర్ 17ను వివిధ వర్గాల ఆధ్వర్యంలో వేర్వేరు పేర్లతో ఘనంగా నిర్వహించారు. ఓయూ ఆర్ట్స్ కళాశాల వేదికగా ప్రజాపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఓయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఓఎస్డీ ప్రొఫెసర్ రెడ్యా నాయక్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సయీదా తలత్ సుల్తానా, వైస్ ప్రిన్సిపల్ రామ్ బీనవేణి పాల్గొన్నారు. ఇంగ్లిష్ అండ్ ఫారెన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ (ఇఫ్లూ)లో విముక్తి దినోత్సవం పేరుతో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఫ్లూ వీసీ ప్రొఫెసర్ హరిబండి లక్ష్మి జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.నరసింహారావు, ప్రోక్టర్ టి.శాంసన్, డీన్లు ప్రొఫెసర్ శ్రీవాణి, ప్రొఫెసర్ సుజాత పాల్గొన్నారు. వారసిగూడ చౌరస్తాలో మాజీ కార్పొరేటర్ స్వరూప జెండా ఎగురవేశారు.

గాంధీ దవాఖాన

బన్సీలాల్‌పేట్: గాంధీ దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ రాజకుమారి, పాల్గొన్న డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ సునీల్‌కుమార్, ఆర్ఎంఓ డాక్టర్ శేషాద్రి, హెచ్ఓడీలు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

అన్నానగర్ చౌరస్తాలో క్షీరాభిషేకం

అన్నానగర్ చౌరస్తాలో తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేసిన నివేదితాసాయన్న, నాయకులు

మారేడ్‌పల్లి, సెప్టెంబర్ 17: సచివాలయం ఎదురుగా రాజీవ్ గాంధీ విగ్రహావిష్కరణకు నిరసనగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు కంటోన్మెంట్ నియోజకవర్గంలో మంగళవారం నిరసన తెలిపారు. అన్నానగర్ చౌరస్తాలో తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ నాయకురాలు నివేదితా సాయన్న క్షీరాభిషేకం చేశారు. ఆమె మాట్లాడుతూ తెలంగాణ తల్లి విగ్రహం ఉండాల్సిన చోట రాజీవ్ గాంధీ విగ్రహం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడం సరికాదన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ గౌరవాన్ని పెంచేలా బీఆర్ఎస్ చర్యలు తీసుకుటుందని వెల్లడించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు దాసరి కర్ణకుమార్, గజ్జెల గోపాల్, రాకేశ్‌మాదిగ, దర్శన్, విష్ణు పాల్గొన్నారు.

తెలంగాణ అభివృద్ధి ఘనత బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌దే..

బొల్లారం: తెలంగాణ అభివృద్ధి ఘనత బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కే దక్కుతుందని బోయిన్‌పల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టీఎన్ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు కంటోన్మెంట్ అన్నానగర్ చౌరస్తాలో సీనియర్ నాయకులు, బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచం గర్వించే రీతిలో కేసీఆర్ సచివాలయాన్ని నిర్మించారని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇంకా ప్రతిపక్ష నాయకుడినని అనుకుంటున్నారని, సీఎం హోదాకు తగినట్టుగా మాట్లాడి ప్రజలకు మంచి పాలన అందించాలన్నారు. బోర్డు మాజీ సభ్యురాలు అనిత మాట్లాడుతూ తెలంగాణ తల్లి విగ్రహం నెలకొల్పకుండా రాజీవ్‌గాంధీ విగ్రహం ఆవిష్కరించడం సరికాదన్నారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పనస సంతోష్, మాజీ డైరెక్టర్ దేవులపల్లి శ్రీనివాస్, శర్‌వీణ్, సాయికిరణ్, కుమార్, కనకయ్య, శ్యామ్‌రెడ్డి, ప్రకాశ్‌కుమార్, ప్రవీణ్, లక్ష్మణ్, బాబు, వాహీబ్, ఎల్లేశ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేసిన మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టీఎన్ శ్రీనివాస్, బోర్డు మాజీ సభ్యురాలు అనితప్రభాకర్, తదితరులు